## (తెలుగు అనువాదము)

**సూచనలు:** అభ్యర్థి 15 ప్రశ్నలకు సమాధానము వ్రాయాలి ఒక్కొక్క విభాగం నుండి 5 ప్రశ్నలు వ్రాయాలి. ప్రతి ప్రశ్నకు 10 మార్కులు.

### భాగము I

1. (ఎ) సింధు మరియు వైదిక నాగరికతల మౌలిక లక్షణాలను తులనాత్మక దృష్టితో పరిశీలింపుము.

**లేక**

(బి) జైన మతం మరియు బౌద్ధ మతాల అవిర్భావానికి, పెరుగుదలకు దోహదపడిన అంశాల్ని పరిశీలింపుము.

2. (ఎ) భారతీయ సంస్కృతిపై ప్రత్యేకంగా భక్తి ఉద్యమాలపై ఇస్లాం మత ప్రభావాన్ని చర్చించుము

**లేక**

(బి) భారతీయ కళలు మరియు వాస్తు శిల్పానికి మొఘలుల సేవలను ఉదాహరణలు సహితంగా మదింపు చేయుము.

3. (ఎ) ఆధునిక భారతదేశంలో బ్రిటీష్ వారు ప్రవేశ పెట్టిన ఆర్థిక, రాజకీయ మరియు పరిపాలన సంస్కరణాల్ని విమర్శనాత్మకంగా పరిశీలించుము.

**లేక**

(బి) 1885 – 1947 సంవత్సరాల కాలంలో భారత జాతీయత పరిణామ క్రమాన్ని ప్రత్యేకంగా మూడు దశల స్వాతంత్ర్య సంగ్రామ క్రమాన్ని వివరించండి.

4. (ఎ) ఆధునిక భారత దేశంలో ప్రత్యేకంగా రాజారామ్‌మోహన రాయ్, జ్యోతిబాపూలే, నారాయణ గురు అధ్వర్యంలో అవిర్భవించి, పెంపొందించబడిన సాంఘీక–మత సంస్కరణ ఉద్యమాల్ని వర్ణింపుము.

**లేక**

(బి) అస్పృశ్యతా నివారణ (రద్దు) మరియు హరిచనాభ్యుదయం పట్ల మహాత్మా గాంధి – అంబేడ్కర్‌ల ఉద్దేశ్యాల్ని పోల్చి విశిష్ఠ భేదాల్ని, తారతమ్యాలను చూపింపుము.

5. (ఎ) కర్షక మరియు కార్మిక ఉద్యమాల పుట్టుక, పెరుగుదల్ని వివరించి, భూస్వామ్య వలసవాద వ్యతిరేక ఉద్యమాల్లో వాటి పాత్రను తెల్పుము.

**లేక**

(బి) 1947 భారత దేశ విభజనకు దారితీసిన క్రమాన్ని మరియు సంఘటల్ని నిర్ధారించుము.

## భాగము II

6. (ఎ) శాతవాహనుల కాలంనాటి ప్రాచీనాంధ్ర దేశంలోని సామాజిక–ఆర్థిక మరియు మతపరిస్థితుల్ని చర్చించుము.

**లేక**

(బి) ప్రాచీనాంధ్ర దేశంలో బౌద్ధ మత వ్యాప్తి మరియు బౌద్ధకళలు, వాస్తు శిల్పాల ముఖ్యలక్షణాలపై ఒక వ్యాసాన్ని వ్రాయుము.

7. (ఎ) మధ్యయుగాల ఆంధ్ర దేశం ప్రత్యేకంగా కాకతీయుల కాలంనాటి సాంఘిక, ఆర్థిక పరిస్థితుల్ని వర్ణింపుము.

**లేక**

(బి) తెలుగు భాష మరియు సాహిత్యానికి కుతుబ్ షాహీల సేవల్ని తెల్పుము.

8. (ఎ) ఆధునిక ఆంధ్ర దేశంలో ఆది ఆంధ్ర ఉద్యమ పుట్టుక, పెరుగుదల్ని తెల్పుతు దళితచైతన్య పెరుగుదలలో గుర్రంజాషువా బోయి భీమన్న పాత్రల్ని నిర్ధారింపుము.

**లేక**

(బి) 1935 – 1947 మధ్య కాలంలో ఆంధ్ర దేశంలో సాగిన స్వాతంత్రపోరాటంలో సోషలిస్టుల మరియు కమ్యూనిష్టుల పాత్రను విమర్శనాత్మకంగా పరిశీలింపుము.

9. (ఎ) తెలంగాణ సాంఘిక–సాంస్కృతిక చైతన్య ప్రాముఖ్యతను వివరించి ప్రత్యేకంగా దానిలో ఆది హిందూ మరియు ఆంధ్ర మహాసభల పాత్రను వెలికి తీయుము.

**లేక**

(బి) నిజాం రాష్ట్రంలో స్వాతంత్రోద్యమంలో హైద్రాబాద్ స్టేట్ కాంగ్రేస్ పాత్రను విమర్శనాత్మకంగా పరిశీలింపుము.

10. (ఎ) తెలంగాణ ప్రజల సాయుధ పోరాటంలో కమ్యూనిష్టుల పాత్రను వివరింపుము.

**లేక**

(బి) ఆంధ్ర ప్రదేశ్ స్థాపనకు దారితీసిన క్రమాన్ని మరియు సంఘటల్ని నిర్ధారింపుము.

## భాగము III

11. (ఎ) భారత రాజ్యాంగ ప్రవేశికలో భారత దేశం లౌకిక గణతంత్రం అని పేర్కొన్నది. ఈ ప్రకటనకు సంబంధించిన రాజ్యాంగ నిబంధన (provisions)లెట్టివి?

**లేక**

(బి) భారత దేశములో యూనిఫాం సివిల్ కోడ్ పుట్టుకకు, వృద్ధికి గల వివిధ తీర్పులను పరిశీలించుము

12. (ఎ) పార్లమెంటు చేసిన చట్టాలకు, రాష్ట్రశాసన సభలు చేసిన చట్టాలకు మధ్య వివాదం తలయెత్తినప్పుడు న్యాయ స్థానాలు ఎటువంటి సూత్రాలను ప్రతిపాదించాయి?

**లేక**

(బి) కేంద్రం రాష్ట్రాలపై నియంత్రించే రాజ్యాంగ నిబంధనలను పేర్కొనుము?

13. (ఎ) రాష్ట్రంలో రెండు శాసన సభల మధ్య ఏదైన బిల్లుపై వివాదం ఏర్పడి స్థంభన ఏర్పడినప్పుడు విచార పరిష్కారమెకానిజాన్ని వివరించుము.

**లేక**

(బి) పార్లమెంటు ప్రొసీడింగ్స్‌కు నిరపేక్ష రక్షణ రాజ్యాంగంలో లేదు. – ముఖ్యమైన కేసుల ఆధారంగా దీనిని వివరించుము.

14. (ఎ) 44వ రాజ్యాంగ సవరణ ఆధారంగా రాజ్యాంగంలోని ఆస్థి హక్కును వివరించుము.

**లేక**

(బి) రాజ్యాంగ మౌలిక స్వరూపం పార్లమెంటు రాజ్యాంగ వివరణ అధికారాన్ని పరిమితం చేస్తుంది. – చర్చించుము.

15. (ఎ) మానవ హక్కుల కమీషన్ అధికారాలను, కార్యకలాపాలను వివరించుము.

**లేక**

(బి) రాజ్యాంగ స్కీంలోని షెడ్యూల్డ్ కులాల వర్గీకరణను పరిశీలించుము.

SAKSHI